మహబూబ్‌నగర్‌ను నెంబర్‌వన్ స్థానంలో నిలపాలి

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 2 ప్రభాతవార్త: మహబూబ్ నగర్ జిల్లాను అన్ని అంశాలలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన సమీకృత జిల్లాఅధికారుల కార్యాలయభవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా రెడ్‌క్రాస్‌శాఖ రాష్ట్రంలోనే కాక, దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉండడం గర్వంగా ఉందని, ఇటీవల జాతీయ స్థాయి లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ గోల్డ్‌మెడల్ సాధించ డం సంతృప్తిగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా బాగా సేవలందించే విధంగాకార్యక్రమాలు చేపట్టాలన్నారు. సేవలం దించడమే ధ్యేయంగా రెడ్‌క్రాస్‌లో సభ్యులు చేరాలని పిలుపు నిచ్చారు. ప్రతి అంశంలోను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు ఉదాహ రణగా కెసిఆర్ ఎకో అర్బన్ పార్కును తీసుకోవచ్చని, మొదట కేవలం 300ల ఎకరాలలో కెసిఆర్ ఎకో అర్బన్ పార్కును

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చేయాలని సంకల్పించామని అయితే ఇతర జిల్లాల్లో 400లకు పైగా ఎకరాలలో ఇలాంటి పార్కులు ఉన్నాయని దృష్టిలో ఉంచుకుని దేశంలోనే అతి పెద్దదైన 2097 ఎకరాలలో కెసిఆర్ ఎకో అర్బన్ పార్కును ఏర్పాటు చేశామన్నారు. కెసిఆర్ ఎకో పార్కులో ఎక్కడా లేనివిధంగా నైట్ సఫారీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఐటి పార్కులో దేశంలోనే పెద్దదైన లిథియం గిగాసెల్ ఫ్యాక్టరీ, అతి పెద్ద ఎనర్జీ పార్కు సైతం మన వద్దే ఉందనే విధంగా తీర్చిది ద్దుతామన్నారు. జెనీవాలోని రెడ్‌క్రాస్‌లో మహబూబ్‌నగర్ జిల్లాపేరు వినపడేలా కృషిచేయాలని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రూ.వెయ్యి కోట్లతో నిర్మిస్తున్నా మని, ఇది కూడా అతిపెద్ద ఆసుపత్రి కానుందని ఆయన తెలి పారు.ఇండియన్ రెడ్‌క్రాస్ ద్వారా అనాధాశ్రమం, అంధుల ఆశ్రమ పాఠశాలవంటివి బాగా నిర్వహించాలని, ఆసక్తి ఉన్న వారినే రెడ్‌క్రాస్‌లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. రెడ ్‌క్రాస్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి యూత్ రెడ్‌క్రాస్, జూని యర్ రెడ్‌క్రాస్, ఇతర అంశాలలో బంగారు పతకాలు సాధిం చిన సభ్యులకు పథకాలను అందజేసి అభినందించారు. వివిధ అంశాలలోగోల్డ్‌మెడల్స్ సాధించిన తహసిల్దార్‌లు, ఇతర అధి కారులు,జీవితకాల సభ్యులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రూపొందించిన వార్షిక రిపోర్టును విడుదలచేశారు.జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, ఏఎస్పీ రాములు, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు లయ న్ నటరాజ్, ట్రెజరర్ జగపతిరావు తదితరులు మాట్లాడారు.

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

9న మెగా జాబ్‌మేళా

◆టాస్క్ ఆధ్వర్యంలో శిల్పారామంలో నిర్వహణ

◆జాబ్‌మేళాలో పాల్గొననున్న 10 ఐటి కంపెనీలు

◆జిల్లా యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయం

◆రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 02 ప్రభాతవార్త: స్థానిక యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలన్న ఏకైక ధ్యే యంతో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వ ర్యంలో ఈ నెల 9న మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ జాబ్‌మేళాలో సుమారు 10 ఐటి కంపనీలు పాల్గొంటున్నాయని, 9వ తేదీ ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు శిల్పారామంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన యువతి,యువకులు ముఖ్యంగా డిగ్రీ, ఐటి, ఇంజనీరింగ్ ఆపై చదివిన అభ్యర్థులం దరు ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చని ఆయన స్పష్టం చేశా రు. 9న నిర్వహించనున్న జాబ్‌మేళాపై బుధవారం సమీకృత జిల్లాఅధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి మాట్లా డుతూ, ఒకప్పుడు మహబూబ్‌నగర్ జిల్లా కూలీలు, లేబర్, పాలమూరు కూలీలకు ప్రపంచ ప్రసిద్ధి అని,అలాంటిది ఇప్పు డు మహబూబ్‌నగర్‌లోనే ఐటి కారిడార్ ఏర్పాటుచేసి అక్కడ వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పని చేస్తున్నామని,ఇందులో భాగంగానే మొదటివిడతన 10 కంపె నీలు 9న సుమారు 650 మంది అభ్యర్థులకు ఉద్యో గాలు కల్పించనున్నాయని.జువేన్ టెక్నాలజీస్ ఇంక్,ముల్లేర్ డాట్ కనెక్ట్, అర్బన్‌టెక్, ఐటి విజన్ 360,అమరరాజా,భారత్ క్లౌడ్, సీగ్రోవ్ సిస్టమ్స్,ఫోర్ ఓక్స్,ఎస్2, ఇంట్యూట్స్ తది తర కంపెనీలు ఈ జాబ్‌మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రారంభ దశలో మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన అభ్యర్థులకు ఈ ఉద్యోగ అవకా శాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సంవత్స రం అమర రాజా ద్వారా మరో 10 వేల మంది కి ఉద్యోగావ కాశాలుకల్పించనున్నట్లు తెలిపారు. హన్వాడలోఫుడ్ పార్కును సైతం ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.చదువు కున్న వారందరికిఅన్ని వర్గాలవారికి ఉద్యోగాలు కల్పించాల న్నదే తమ అభిమతమని తెలి పారు. మహబూబ్ నగర్‌లో ఐటి కారిడార్ ఏర్పాటు కావడం ఏర్పాటు కావడం, జాతీయ రహదారి, శంషాబాద్ విమానాశ్రయందగ్గరలో ఉండడం, షాద్‌నగర్ వరకు మెట్రోరైలు సేవలు రానున్న దృష్ట్యా భవిష్య త్తులో దివిటిపల్లి ఐటి కారిడార్‌కు మెట్రో రైళ్లు రావడానికి అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టి లో ఉంచుకుని మహ బూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దనున్నామని మంత్రి వెల్లడించారు.ఐటి టవర్ నుండి మహబూబ్‌నగర్ పట ణం వరకు 100ఫీట్ల బైపాస్ రహదారి త్వరలో పూర్తి చేయ నున్నామన్నారు.గతంలో మహబూబ్‌నగర్‌లో ఒక్క ఇండస్ట్రీ ఉండేది కాదని, బతుకు దెరువు కోసం తప్పనిసరిగా ఊరు విడిచి వెళ్లేవారని,దీనిని దృష్టిలో ఉంచు కుని ఇక్కడ వారికి ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ఐటి కారిడార్ ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, టాస్క్ డైరెక్టర్ ప్రదీప్, రాష్ట్రప్రభుత్వ ఐటి ఇన్వెస్ట్ సీఈఓ విజయ రంగినేని, జిల్లా ఎస్పీ కె.నరసింహతదితరులుఈమీడియా ప్రతినిధుల పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణల నమోదుకు ఆగస్టు 5 చివరి తేదీ : వనపర్తి కలెక్టర్

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనవర్తి టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలు నమోదు చేసుకో వడానికి ఆగస్టు 5వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతీది ఆవిష్కరణగా భావించడం జరుగు తుందన్నారు. అలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయరంగం లో, గ్రామ స్థాయిలో అనేకం జరుగుతుంటాయి వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సాప్ నంబర్ పంపించాలని సూచించారు. అన్ని ఆవిష్క రణలను హైదరాబాద్‌లోని సాంకేతిక (ఐ.టి) శాఖకు పంపించడం జరుగుతుందన్నారు.ఎంపికైన ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగేస్వాతంత్ర్య దినోత్స వం రోజు పరేడ్ గ్రౌండ్‌లో ఒక స్టాల్ పెట్టి ఆవిష్కరణను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి నూతన ఆవిష్కరణలపై చర్చించడం, ఆవిష్కరణ ప్రదర్శించడం, ప్రజలకు అవగాహన కల్పించడం జరగాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే నూతన ఆవిష్క రణలను ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించే దుకు యువత చొరవ తీసుకోవాలని తెలియజేశారు.

ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఆగస్టు 02 ప్రభాతవార్త: ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన సత్తమ్మకు మంజూరైన రూ.30,500లు, జె.యాదయ్యకు మంజూరైన రూ.20వేల చొప్పున సీఎంరిలీఫ్ ఫండ్‌చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో సప్పిడి అంజయ్య మృతి చెందాడు.మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పరా మర్శించి మృతదేహంపైపూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్,ఆగస్టు 02 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులం దరికి నేటినుంచి రునమాఫీ అమలు పథకాన్ని ప్రారం భించడం అభినందనీ యమైన అంశమని నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ముఖ్యమంత్రి మన సీఎం కెసిఆర్ అన్నారు. అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్న ఏకైక నాయ కుడని వారన్నారు. మక్తల్ నియోజకవర్గం రైతులందరి తరపున కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ

◆భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాదికి రూ.12వేలు

◆ఎకరాకు రూ.5వేలు పెట్టుబడి సాయం

◆రూ.500లకే గ్యాస్ సిలిండర్ : మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, ఆగస్టు2, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ను జమ్మి చెట్టు నుండి ప్రారం భించి, 18వ వార్డు, 19వ వార్డు, 21వ వార్డులలో తిరుగుతు ప్రజలకు హామీ లు ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ మహి ళలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలకు ప్రతి ఏడాదికి రూ.12వేలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.18 సం.లు పైబడిన విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు అందించ డం జరుగుతుందని,రైతుకు ఎకరాకురూ.5వేలు పెట్టుబడి సాయం అందిస్తా మని, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఎస్సీ, ఎస్టీ లకు రూ.6 లక్షలు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 21వ వార్డులో హరిజనవాడ కరైమ్మ గుడి దగ్గర పాదయాత్ర సందర్భంగా కరైమ్మ గుడి దగ్గర కరైమ్మ గుడిని దర్శించుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ మంత్రి చిన్నారెడ్డి, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,

మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి

వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్ మియా,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్లరవి సేవాలాల్ రాష్ట్రనాయకులు సిరాజు ద్దీన్,మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్‌మియా,మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్యంకొండ, మెంటపల్లి రాములు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లన్న,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, ఆసిఫ్ మియా, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, వనపర్తి మండల అధ్యక్షుడు వెంకట్ నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్,గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమా ర్‌రెడ్డి, ధర్మారెడ్డి, బాబురెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి,గంధం లక్ష్మయ్య, ఇంద్ర నాగన్న, సీతన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులుపిట్టల శ్రీను, అబ్దుల్లా, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్, ఇండియన్ భాష ద్యారపోగు విజయ్, రాజన్ ,ద్యారపోగు శివశంకర్,ద్యారపోగు శివ,భాష,చిట్టెమ్మ, జయమ్మ, శివ, వెంకట ేష్, మోజర్ల మన్యం, రామన్యం, ఆల్ట నర్సిర్ బిక్కుమియా, బషీర్, ముచిడ్, ఖదీర్,జావిడ్, తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

నూతన ఆవిష్కరణల నమోదుకు ఆగస్టు 5 చివరి తేదీ..

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు2 ప్రభాతవార్త: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలు నమోదు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్య లను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతిది ఆవిష్కరణగా భావించడం జరుగుతుందన్నారు. అలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో గ్రామ స్థాయిలో అనేకం జరుగుతుంటాయి వాటిని ఇన్నోవేటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 910067 8543 అనే వాట్సాప్‌కు పంపించాలన్నారు. అన్ని ఆవిష్కరణలను హైదరాబాద్ సాంకేతిక శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. ఎంపికైన ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్‌లో ఒక స్టాల్ పెట్టిఆవిష్కరణ ప్రదర్శించడం,ప్రజలకు అవగాహన కల్పించడం జరగాలని సూచించారు. గ్రామ స్థాయిలో నిర్వహించే నూతన ఆవిష్కరణలను ఇంటిటా ఇన్నో వేటర్‌లో నమోదు చేయించేందుకు యువత చొరవ తీసుకొవాలని తెలిజేశారు.

జిల్లాలో క్లిష్టమైన లేదా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 02 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో క్లిష్టమైన లేదా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఏమైనా ఉంటే సూచించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ రెవెన్యూ, పోలీస్‌అధికారులను ఆదేశించారు.రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకొని నాగర్‌కర్నూల్ జిల్లాలో కిష్టమైన లేదా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి బుధవారం ఉదయం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ, పార్లమెంట్ లేదా లోకల్ బాడీ ఎన్నికల్లో ఏదైనా పోలింగ్ కేంద్రంలో ఏమైనా గొడవలు గాని లేదా కుల మతపరమైన ఘర్షణలు, ఓటు వేయడానికి ప్రభావం చూపే సంఘటనలు, లేదా ప్రజలు భయంతో ఓటు వేయడానికి ముందుకు రాలేని పరిస్థితులు ఏమైనా ఉన్నాయా ఉంటే పూర్తి సమాచారంతో నివేధిక ఇవ్వాలన్నారు. జిల్లాలో వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు ఏవి లేవని ఒక నిర్ధారణకు రాగా క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు కొన్ని ఉన్నాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ అలాంటి క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో ఎన్ని ఉన్నాయో ఎక్కడెక్కడ ఉన్నాయో నివేధిక రూపంలో ఇవ్వాలి ్నందిగా సూచించారు. పోలీస్ అధికారులు, ఆర్డీఓలు సమన్వయంతో జాబితా సిద్దం చేసి ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతారామారావు, ఆర్డీఓలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మృతి చెందిన మంగదొడ్డి వేమన్న

వీపనగండ్ల,ఆగస్టు2,ప్రభాతవార్త: మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన మంగదొడ్డి వేమన్న (45) వ్యక్తి విద్యుత్ షాక్‌తో బుధవారం మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామ సమీపంలో కోళ్ల షెడ్డు ఏర్పాటు చేసుకుని కోళ్లను పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. షెడ్డు దగ్గర కరెంటు సమస్య ఏర్పడింది. విద్యుత్ వైర్లను సరి చేస్తుండగా షాక్‌కు గురై పడిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు విద్యుత్ సరఫరా నిలిపివేసి చికిత్స నిమిత్తం వేమన్నను వీపనగండ్ల ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య గంగమ్మ ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో.. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

■ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉప్పునుంతల,ఆగస్టు 02 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డా. గువ్వల బాల రాజు అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలోనిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం పునర్నిర్మాణం కార్యక్రమంలో భాగంగా పాల్గొని భూమిపూజ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాఘవులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల పురోగతికి తీసుకురావడం జరిగిందని, సిఎం కెసిఆర్ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. గ్రామంలో దేవాల యాల అభివృద్ధికి 20లక్షలు మంజూరుచేయించి భూమిపూజ చేయడంతో గ్రామస్తులు ఎమ్మె ల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోగువ్వల బాలరాజ్‌తో పాటు గ్రామసర్పంచ్ రాఘవులు,పిరట్వాన్‌పల్లి,సర్పంచ్ తాడూరు శివుడు, నాయకులు నర్సింహ్మ, సుల్తాన్,హన్మంతు, సైదులు, రేణయ్య, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మహ్మదాబాద్, ఆగస్టు 02 ప్రభాతవార్త: మండలంలోని ఆముదాలగడ్డ తండా గ్రామంలో కిషన్‌నాయక్ అకాల మరణం చెందడంతో మరణ వార్త తెలు సుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా ఐదువేల రూపాయలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఆముదాలగడ్డ తండా, సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ సంతోష్ రవి, కాంగ్రెస్ నాయకులు గండేటి చంద్రయ్య, గోపాల్‌రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ◆ నూతన అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

నూతన అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 02 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా నియామకమైన 108,102 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ కేటా యించాలంటే గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలు ఆరోగ్యపరమైన ఎలాంటి ఇబ్బంది పడకుండా ఏదైనా ప్రమాదానికి గురైతే వారి కి ఆసుపత్రికి వెళ్లే విధంగా అంబులెన్స్‌ను కేటాయిం చడం జరిగింది.ప్రజల ఆరోగ్యం కొరకు వైద్యా రోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ప్రైవేట్ ఆసుఎ ్రత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందిస్తూ గ్రామీణ ప్రాంతాలలో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి గ్రామీ ణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వమని భవిష్యత్తుల్లో ఎలాంటి వైద్య అవసరం పడిన ఇతర ప్రాంతాలకు, ఇతర రా

సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, ఆగస్టు2, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు సహకారంతో సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధ వారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని వాల్మీకి , యాదవ్, చంద్ర నాయక్ తండా కమ్యూనిటీ భవనాలకు మంజూరైన ఐదు లక్షల ప్రొసీడిం గ్స్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనా ర్టీలకు కుటుంబాలు అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన అన్నారు. దేశం లో ఏ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా, రైతు బంధు, రైతులకు ఉచిత విద్యుత్ వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో సబ్బండ వర్గాలు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు.

నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే: అమరచింత మండలానికి

అమరచింతలో నూతన అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్య తెలంగాణే లక్ష్యం గా రాష్ట్రంలో ఎమర్జెన్సీ సేవలను అందించడానికి నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారని అందులో భాగంగానే మన అమరచింతకు కొత్త అంబు లెన్స్ మంజూరు అయిందని ప్రజలు అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో

భవనాలకు మంజూరైన ప్రొసీడింగ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, మాజీ జడ్పీటీసీ హెచ్‌బీ రాజేందర్ సింగ్, టీఆర్ఎస్ నాయకులు బాలరాజు, రఫీ, తోకలి రమేష్, కౌన్సిలర్లు, రాజ్ కుమార్, మినిగ లక్ష్మి వెంకటేష్, సింధు, శాన్వాజ్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు

వీపనగండ్ల, ఆగస్టు2, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన వెంకటంపల్లి బోయ నరసింహ ఇటీవలికాలంలో అనారోగ్యంతో చనిపో యారు. స్థానిక సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, రైతుబంధు సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా వారికి ఆర్థిక సహాయం,నిత్యవసర సరుకులు అందజేశారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యా న్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంక టరెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, పోతుల వెంకటరెడ్డి, గోపి,రామకృష్ణ, నక్కవిష్ణు, కావలిమహేష్, వెంకటేష్, వీరబాబు, కృష్ణయ్య, జేసీబీ కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ

ఖిల్లాఘణపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల రైతులు బీటీ రోడ్లపై ట్రాక్టర్లకు కేజీ వీల్స్ అమర్చి రోడ్డుపై నడిపిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రీహరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వర్షాకాలంలో వరి నాట్లు వేయడం కోసం రైతులు ట్రాక్టర్లకు కేజీ వీల్స్ అమర్చి కొత్తగా వేసిన రోడ్లపై అలాగే రావడం వల్ల రోడ్లు డ్యామేజ్ అయి ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లుతుందని కమలోద్దిన్ పూర్, ఆగారం, వెంకటంపల్లి, గట్టుకాడిపల్లి తదితర గ్రామానికి చెందిన రైతు లు పదే పదే పోలీసులు, గ్రామ పంచాయతీ హెచ్చరిస్తున్నప్పటికీ రోడ్లపైకి కేజీ వీల్స్‌తో కొందరు రైతులు ట్రాక్టర్లు తెస్తున్నందున రోడ్లు డ్యామేజ్ అవు తున్నాయి. ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కావునా ట్రాక్టర్స్ ఉన్న రైతులుకేజీ వీల్స్‌రోడ్డుపై పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని డ్రైవర్,ఓనర్లపై కఠిన చర్యలు చట్టపరంగా ఉంటాయని ఎస్ఐ అన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీహరి

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ వినీల రాణి కుర్మయ్య

శ్రీరంగాపురం, ఆగస్టు2, ప్రభాతవార్త:మండల కేంద్రంలోని అంగన్వాడీ మూడ వ సెంటర్‌లో ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని అంగన్వాడీ టీచర్ మంజుల తెలిపారు. బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్న ప్రసాన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వినీల రాణి కుర మయ్య, పంచాయతీ సెక్రటరీ నందకిషోర్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి లక్ష్మమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, మహిళా సంఘం లీడర్ అనురాధ, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, గర్భవతులు,బాలింతలు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీవో లక్ష్మమ్మ, గర్భిణీలకు, బాలింతలకు పోషకా హారంపై తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన చేయడం జరిగింది. ఆరు నెలల అబ్బాయి తేజకు అన్న ప్రసాన్నం కార్యక్రమం, మూడు సంవత్స రాల అబ్బాయి మహర్షికి అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయా నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మహెందర్ నాయక్

కోయిల్‌కొండ,ఆగస్టు 02 ప్రభాతవార్త: మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడుగా మండలంలోని అంకిళ్ల గ్రామ ఎంపిటిసి విస్లావత్ మహెందం నాయక్‌ను నియమిస్తూ నియామకపు పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడు లింగం నాయక్‌లు బుధవారం జిల్లా కేంద్రంలో అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన విస్లావత్ మహెందర్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నన్ను మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులుగా నియ మించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో పర్యటించి గిరిజనులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వివరిస్తానన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మూసాపేట,ఆగస్టు 02 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. మూసాపేట మండల పరిధిలోని నిజలాపూర్ గ్రామానికి చెంది న చెన్నయ్యకు మూడు లక్షల చెక్కును అలాగే అచ్చయిపల్లి గ్రామానికి చెందిన శాంతన్నకు 13,500ల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి అందజేశారు.జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్, అచ్చయిపల్లి సర్పంచ్‌చంద్రశేఖర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

మాగనూరు, ఆగస్టు 02 ప్రభాతవార్త: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని, వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటుసంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగ న్‌వాడి సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. తల్లిపాల వారోత్సవాల సంద ర్భంగా స్థానిక ఎనుగొండలోని హెల్త్ సబ్ సెంటర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమెమహిళలనుద్దేశించి మాట్లాడారు. తల్లిపాల ద్వారా బిడ్డకు ఏడు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని, కాన్పు అయిన వెంటనే ముర్రుపాలు పట్టించడంతో బిడ్డ రోగాల బారిన పడకుండా రక్షణ కవచంలా పని చేస్తాయని,బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆమె తెలిపారు. సూపర్‌వైజర్ స్వర్ణలత, ఎఎన్ఎం శారద, అంగన్‌వాడి టీచర్ ఎ. రాజేశ్వరి దేవి, లలితబాయి, బాలనర్సమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

- నేడు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి టౌన్, ఆగస్టు2, ప్రభాతవార్త: జిల్లాలో రక్తహీనతను పారద్రో లేందుకు ఆగస్టు 3న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు తినిపిం చడం జరుగుతుందన్నారు. నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత ఏర్ప డిన సరైన శారీక ఎదుగుదల లేకుండా అనారోగ్యానికి గురవుతారు. దీని ని నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా నులి పురుగుల నివారణ మాత్రలు అన్ని గ్రామాలలో , ప్రభుత్వ ప్రైవేటు , విద్యా సంస్థలలో, అంగన్వాడీ కేంద్రాలలో తినిపించడం జరుగుతుందన్నారు. ఆల్బెండజోల్ మాత్ర

నమిలి మంచినీటితో (కాచి చల్లార్చిన) తినిపించాలని గ్రామస్థాయిలో ఆశ, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళా శాల స్థాయి సంబంధిత ఉపాధ్యా యులు, అధ్యాపకులు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిఒక్కరు బాధ్యత తీసుకుని ప్రతిఒక్కరికి అవగాహన కల్పిం చాల్సిం దిగా కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 3, 2023 నాడు ఏదేని కారణం చేత ఆల్బెండజోల్ మాత్రలు తీసుకుని బాలబాలికలకు ఆగస్టు10న ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రలు తినిపించడం జరుగుతుందన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా చికిత్స అందిస్తున్నక్లినిక్ సీజ్

- సాయి పాలీ క్లినిక్‌పై ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు - కలెక్టర్ ఆదేశాల మేరకే సీజ్ చేశామన్న జిల్లా వైద్యశాఖ అధికారులు

వనపర్తి వైద్య విభాగం, ఆగస్టు2, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న సాయి పాలీక్లినిక్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ రవిశంకర్ బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిశంకర్ మాట్లాడు తూ... అర్హత లేని డాక్టర్లు చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్నందున ఆసు పత్రిని సీజ్ చేశామని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మంలో నిబంధనలకు విరుద్ధంగా చికిత్స అందిస్తున్న సాయి పాలీ క్లినిక్ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలంటూ ఐదు పర్యాయాలు ఫిర్యాదులు చేయడం వల్ల జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం ఆసుపత్రిని తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా చికిత్స అందిస్తున్న ఆసుపత్రులను తనిఖీలు చేసి సీజ్ చేయడం జరుగుతుందని, విద్యార్థత్తలను బట్టి వారు చికిత్స అందజేయాలని ఆర్ఎంపీ,హోమియోపతి వారు చికిత్స చేయడం విరుద్ధమని తెలిపారు.చికిత్సలుఅందిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని డీఎంహెచ్‌వో ఆదేశిం చారు.ఈ

సాయి పాలీ క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

కార్యక్రమంలో డిప్యూటీడీఎంహెచ్‌వో డాక్టర్‌శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖసిబ్బంది చంద్రయ్య,మద్దిలేటి, నరసింగరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి చేరికలు

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,ఆగస్టు 02 ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ పరిధిలో ఒకటో వార్డు రాందాస్ తండా, నల్లగుట్ట తండాలకు చెందిన దాదాపు 50 మంది బిజెపి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎం కెసిఆర్ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీలోచేరిన తండాల వాసుల్లో శంకర్ నాయ క్, లక్ష్మణ్‌నాయక్, ఈర్యానాయక్, సోమ్లానాయక్,రామునాయక్, జాన కి,మణెమ్మ తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపికదిరె శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార

పార్టీలో చేరినవారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

సంఘం అధ్యక్షుడుమానెమోని సత్యనారాయణ, ముడా డైరెక్టర్లు మూస సాయిలు, సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు మొల్గరనర్సింహులుగౌడ్‌తో పాటు నాయకులు సత్తూరు నారాయణగౌడ్, టి. మురళీధర్‌గౌడ్, మేకల సత్యనారాయణ, మూస బాలస్వామి, శివ రాజు, బాలకోటి, రామకృష్ణ, అజ్జు, జాకిర్ బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు,గడ్డం ప్రేమ్,సత్తూరు సురేష్‌గౌడ్,మాలవెంకటేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం

మల్దకల్, ఆగస్టు 02 ప్రభాతవార్త: దాసరిపల్లి గ్రామ సర్పంచ్ భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో దాసరిపల్లి నుండి బిజ్వారంకు బిటిరోడ్డుకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్దకల్ ఎంపిపి వై. రాజారెడ్డి, జడ్పీటిసి వై. ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా వీరికి గ్రామ సీని యర్ గుడిసె రామన్న పూలబొకేతో స్వాగతం పలికి శాలువాతో సన్మాని ంచారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో మంజూరైన దాసరిపల్లి నుండి బిజ్వారంకు బిటి రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రాజారెడ్డి మాట్లాడుతూ గత పాల కుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో ఏళ్లుగా దాసరిపల్లి నుండి బిజ్వారం బిటి రోడ్డు అమలుకు నోచుకోక దాసరిపల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను గ్రామ సర్పంచ్ భరత్ ండ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి దాసరిపల్లి నుండి బిజ్వారంకు బిటి రోడ్డును మంజూరు చేయించారని అన్నారు. నిరంతరం నియోజ కర్గం అభివృద్ధికై పరితపించే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే కృష్ణమోహ న్‌రెడ్డి అన్నారు. ఇలాంటి నాయకులను ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే

భూమిపూజ చేస్తున్న ఎంపిపి.. ఎంపిపి, జడ్పీటిసిలను సన్మానిస్తున్న దృశ్యం

గద్వాల నియజకవర్గం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భరత్‌రెడ్డి, బిఆర్ఎస్ సీని యర్ నాయకులు గుడిసె రామన్న, దివాకర్‌రెడ్డి, గుడిసె గోవింద్, సర్వే శ్‌రెడ్డి,బజారన్న, కుమ్మరి గోవింద్,గుడిసె సవారన్న. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థి విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 02 ప్రభాతవార్త: పేదింటి బిడ్డల చదు వులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఓ వరమని నాగర్‌కర్నూల్ ఎమ్మె ల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలంలోని చెర్ల ఇటిక్యాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి బచ్చాల్‌గౌడ్ కుమార్తె అమెరికాలోని డేటా సైన్స్ వైదియా యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివేందుకు సీటు రావడంతో ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని తల్లిదండ్రులు కోరడంతోస్పందించిన ఎమ్మెల్యే ఓవర్సీస్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసి జీవో కాపీని బుధవారం అందిచారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత విదేశాల్లో చదవాలనే కోరిక చాలా మందికి ఉంటుందని, కానీ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు పలువురు విద్యార్థులు స్వస్తి పలుకుతున్నారని, అలాంటి వారిని ప్రొత్సహించి విదేశాల్లో చదవాలనే లక్ష్యాన్ని నేరవే ర్చుందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం

స్కాలర్‌షిప్ జీవో కాపీని అందజేస్తున్న నాగర్‌కర్నూల్ ఎమ్మె ల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

అమలు చేస్తుందన్నారు. విదేశీ చదువు కలలు నేరవేరుస్తున్న పథకం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకమని, ఒక్కొక్కరికి రూ.20లక్షల చొప్పున స్కాలర్‌షిప్ అదనంగా, వీసా చార్జెస్ విమాన టికెట్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్, ఈసీబీలకు వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణానికి సిమెంట్ అందజేత

కల్వకుర్తి, ఆగస్టు 02 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన సింగపాకుల నర్సమ్మకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్ ఇంటి నిర్మాణానికి ఇచ్చిన హామీలో భాగంగా బుధవారం గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇంటిని దార మోని గణేష్ ద్వారా అందించారు. ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందించ

డంతో ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో దార మోని గణేష్, మొగులయ్య, తిరుపతయ్య, రాజు తదితరులు ఉన్నారు.

విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కోయిల్‌కొండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: కోయిల్‌కొండ మండలం కేశవాపూర్ గ్రామ పంచాయతీలో విత్తనశుద్ధి, పురుగుల మందు పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ బత్తుల మొగు లయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి అధికారులు హాజరై రైతులతో ముఖాముచ సమావేశం నిర్వహించి కూరగాయల పంటలపై పలు రకాల సూచనలు రైతులకు ఇచ్చారు. కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతుక్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ అధికారి రవిశంకర్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో 20 మంది పురుషులకు, మహిలలకు, 10 మంది కూరగాయల రైతులకు వారం లో ఒకరోజు సమగ్ర సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా నూకం వెంకటేష్ నియామకం

జిల్లా అధ్యక్షులుగా నూకం వెంకటేష్‌కు నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన నూకం వెంకటేష్ నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన బండా ప్రకాష్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సత్తయ్య, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, యువజన ప్రధాన కార్యదర్శి జగన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య, మండలాధ్యక్షులు మల్లేష్, నూకం శ్రీనివాసులు, లాలయ్య, చంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

వెల్దండ, ఆగస్టు02 ప్రభాతవార్త: అప్పుడే పుట్టిన బిడ్డకు తన తల్లివద్ద తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి అన్నారు. వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో తాలూకా కమిటీ సభ్యులకు ఘన సన్మానం

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: ఇటీవల గౌడ సంఘం తాలూకా కమిటీని ఎన్నుకున్న సందర్భంగా మండల కేంద్రంలో తాలూకా గౌడ కమిటీ సభ్యు లను గౌడ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. తాలూకా ఉపా ధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్,మట్టమదన్‌గౌడ్, కార్యదర్శులు చెన్నయ్య గౌడ్, కృష్ణయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, బోయినపల్లి అంజయ్యగౌడ్, పాల శ్రీనుగౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షులు మట్ట విష్ణుగౌడ్, సాయికృష్ణగౌడ్, కోటేశ్వర్‌గౌడ్, జంగయ్యగౌడ్, సాయిబాబాగౌడ్, రమేష్‌గౌడ్ లను సన్మానిం చారు. కార్యక్రమంలో మట్ట వెంకటయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్, రమేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం తాలూకా కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు వేయాలన్నదే నా కోరిక

- విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి - బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత క్రాంతిగౌడ్

మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం, రవాణా,వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు వేయాలన్నదే తన కోరిక అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 30వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుడు క్రాంతి గౌడ్‌తో పాటు 200 మంది యువకులు బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి నిరంజన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వంలో విద్య, వైద్యం, రవాణా,వ్యవసాయం, ఉపాధి వంటి అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు.గతంలో ఏ రంగంలోను అభివృద్ధి లేక అవస్థలు ఎదుర్కొన్నామని,వనపర్తి పట్టణం వేగంగా విస్తరిస్తున్నదన్నారు. దానికి అనుగుణంగా నీళ్లు, కరెంటు, రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని అన్నారు. వనపర్తి మున్సిపాలిటీలోని అంతర్గత రోడ్లు పెద్ద ఎత్తున మెరుగుపరిచామని, మరిన్ని రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు ఉంచినట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ కాలనీకి రూ.2 కోట్ల రహదారి పనులు సాగుతున్నాయని, మరో రూ.40 లక్షల రహదారి త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. వనపర్తి అభివృద్ధికి మీ అందరి సహకారం ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్

బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న క్రాంతిగౌడ్

చైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, కౌన్సిలర్లు సమద్, గులాంఖాదర్, నాయకులు తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, గోపి గౌడ్, మధు, తాండవ కృష్ణా రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరూ తొలిమెట్టు శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి



తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కోర్సు డైరెక్టర్‌లు తాహెర్‌పాషా, శేఖర్

లింగాల,ఆగస్టు 02 ప్రభాతవార్త : ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరు తమ విధిగా హాజరు కావాలని కోర్సు డైరెక్టర్లు శేఖర్, తాహెర్‌పాషా అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మొదటిరోజు 2,3 తేదీ అనగా బుధ, గురువారం ఈ రెండు రోజులపాటు తెలుగు సబ్జెక్టుపైన శిక్షణ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంగ్లీష్ సబ్జెక్టుపై సోమ, మంగళవారం అనగా 7,8 తేదీన శిక్షణ కార్యక్రమం ఉంటుందని కోర్సు డైరెక్టర్స్ తెలిపారు. అదేవిధంగా గణితం సబ్జెక్టుపైన బుధ, గురువారం అనగా 9,10 తేదీన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్లు శేఖర్, తాహెర్ పాషా మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అన్వయించాలని కోరారు. విద్యార్థులకు అందజేస్తున్న వర్క్‌బుక్స్ సక్రమంగా వినియోగించే విధంగా చూడాలని కోరారు. సమయ సూచిక ప్రకారం విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలనిసూచించారు.కార్యక్రమంలో ఆర్పి శివప్రసాద్,నరేష్,కురుమయ్య,ఆయా పాఠశాలలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

◆బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు02 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు సహకరించాలని పలు గ్రామాలలో రోడ్లు, భవనాలు సాగు,తాగునీరు అందరికి అందే విధంగా సహకరించాలని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. ముఖ్యంగా అభివృద్ధికి సహకరించాల్సిన అధికారులు తమ స్వలాభం కోసం పనిచేస్తున్నారని అలాంటి వారి కొరకు ఎవరు ఆలోచించాల్సిన అవసరం లేదని రాబోయే ఎన్నికల్లో ప్రజల కొరకు పనిచేసే వారికి సహకరించాలని వారు ఆకాంక్షించారు.

తల్లిపాలతోనే బిడ్డకి సంపూర్ణ ఆరోగ్యం

తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

వనపర్తి వైద్య విభాగం,ఆగస్టు2,ప్రభాతవార్త: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని , బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలన్నీ తల్లిపాలలో ఉంటాయి. ఆగస్టు 1 నుండి 7వరకు ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. బుధవారం రాయిగడ్డ అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత ప్రాధాన్యత గురించి అంగన్వాడీ టీచర్ గర్భిణీలు, బాలింతలకు వివరించడం జరిగింది. తల్లి బిడ్డ జీవితాల్లో తల్లిపాల ప్రాముఖ్యత,తల్లిపాల ఆవశ్యకత గురించిఅవగాహన కల్పించారు. కాన్పు తరువాత మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవని, ముర్రుపాలు ఆరోగ్యానికి తొలి బీజం వేసేవని అన్నారు. తల్లిపాలలో ఉండే ఇమ్యునోగ్లోబలిన్లు బిడ్డ ఆరోగ్యాన్ని రోగనిరోధక శక్తి పెంపొందించడానికి తోడ్పడతాయన్నారు. తల్లిపాలు బిడ్డను ఇన్ఫెక్షన్ల బారినపడకుండా కాపాడుతాయని, ఐదారు రోజులకిపాలు కాస్త పలుచబడిననప్పటికీ వాటిలో కొవ్వులు, లాక్టోజ్ ఉంటాయని, అవి బిడ్డకు మరింత శక్తిని ఇస్తాయని వివరించారు.ఇలా బిడ్డ అవసరాలకు అనుగుణంగా మారిపోయే తల్లిపాలను మించిన ఆహారం మరొకటి లేదని అవగాహన కల్పించారు. అంగన్వాడీటీచర్‌కృష్ణవేణి, గర్భిణీలు,బాలింతలుచిన్నారులు పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల మాత్రల పంపిణీ

వనపర్తి వైద్య విభాగం,ఆగస్టు2,ప్రభాతవార్త: నేడు జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్ర ఆల్బెండజోల్ ను నమిలి మంచినీటితో తినిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలో ఉండే ఆశా, అంగన్వాడీ టీచర్లు పాఠశాల, కళాశాల స్థాయి సంబంధిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, బాలబాలికల చేత ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే బాధ్యత తాము తీసుకోవాలని సూచించారు. ఏదైనా కారణం చేత ఆగస్టు 3వ తేదీనమాత్రలు తీసుకోని బాలబాలికలు ఆగస్టు 10వ తేదీన తీసుకోవాలని తెఇపారు.

ఆల్బెండజోల్ మాత్రల మోతాదు: 1-2 సంవత్సరాల పిల్లలకు అరమాత్ర (200ఎంజి.) చూర్ణం చేసి త్రాగించాలి. 2-3 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర 400 ఎంజి చూర్ణం చేసి తాగించాలి. 4-19 సంవత్సరాల బాల బాలికలకు ఒక మాత్ర 400 ఎంబి నమిలి మింగాలని తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలో1-19 సంవత్సరాలు గల పిల్లలు 1,62,846 ఉన్నారన్నారు. జిల్లాలో 589 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని , అంగన్వాడీ సెంటర్లలో రిజిస్టర్ అయిన పిల్లలు 28326 ఉండగా, అంగన్వాడీ సెంటర్లో ఆన్ రిజిస్టర్‌గా ఉన్న విద్యార్థులు 10566 ఉన్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, టెక్నికల్ కళాశాలలు, ఒకేషనల్ కళాశాలలు 774 ఉన్నాయని తెలిపారు. గురువారం గుర్తించిన బాలబాలికల అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

వీపనగండ్ల,ఆగస్టు2,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండలంలోని 1-19 సం.లలోపు చిన్నారులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల, కళాశాలలో, అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు ఇవ్వడంజరుగుతుంది.తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించి నులి పురుగుల భారీ నుండి కాపాడాలని వారు విద్యా ఉన్నతికి దోహదపడాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తల్లిదండ్రులు, చిన్నారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

అలంపూర్,ఆగస్టు 02 ప్రభాతవార్త: రాజోలి మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ అమ్మపాల అమృతమని, నవజాత శిశువు పెరగడానికి, ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పుట్టినబిడ్డకు గంటలోపల తల్లిముర్రుపాలు పట్టించాలని, ముర్రు పాలలో రోగనిరోధక శక్తి లభిస్తుందని ఆయన అన్నారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు రొమ్ముక్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడుతుందని చెప్పారు. అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, ఏఎన్ఎం మద్దమ్మ, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, సరస్వతి, అనిత, మంజుల పాల్గొన్నారు.

అక్రమ సంపాదన నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా

- విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తున్నాం..
- ప్రజల సమస్యలు మీకు ఎన్నికలు వచ్చినప్పుడే కనబడుతాయా?
- ఆంధ్ర కాంట్రాక్టర్లను అడ్డం పెట్టుకొని అక్రమ సంపాదన కూడబెట్టుకున్న చరిత్ర మాజీ మంత్రికే దక్కుతుంది
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త: రాజకీయాలలోకి వచ్చి ఒక్క రూపాయి అక్రమ సంపాదన నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటానని అందుకు చిన్నారెడ్డి సిద్ధమా? అని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి , మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాది తెరిచిన పుస్తకం అని, నీలాగా మూసి ఉంచిన పుస్తకం కాదని చిన్నారెడ్డిపై ఆయన మండిపడ్డారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా చేసిన అరాచకాలు చాలా ఉన్నాయని బయట పెడితే తట్టుకోలేవని ఆయన హెచ్చరించారు. నంది సీడ్స్ ఎల్లయ్యను పార్ట్‌నర్‌గా అతనిని అడ్డం పెట్టుకొని రెసిడెన్సిగా ఉన్న ఏరియాను కమర్షియల్‌గా మార్చి అక్కడ సినిమా థియేటర్ నిర్మించింది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. నర్సింగాయపల్లి వద్ద నీ అనుచరుడి కోసం అగ్రికల్చర్‌గా ఉన్న భూమిని ఇండస్ట్రీయల్‌గా మార్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది వాస్తవం కాదా అని ఆయన మాజీ మంత్రిని నిలదీశారు. ప్రతి పనికి ఆంధ్ర కాంట్రాక్టర్లను అడ్డం పెట్టుకుని అక్రమంగా ఆస్తులు సంపాదించిన ఘనత మాజీ మంత్రికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. మా నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆంధ్రోళ్ల దగ్గర కాంట్రాక్టులు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. 9 పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్పా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి మంత్రిగా అధికారం చేపట్టి ప్రజలకు నియోజకవర్గానికి ఏమి ఉద్దరించావో ప్రజలకు తెలుసునని నిన్ను గెలిపించిన ప్రజల ముందు నిరూపించుకోవాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 ఏళ్లలో మా మంత్రి అభివృద్ధి చేసి చూపించారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు విజ్ఞులు కాబట్టి 52వేల 400 ఓట్ల మెజార్టీతో వనపర్తి చరిత్ర తిరగరాసి నిరంజన్‌రెడ్డిని గెలిపించారని అన్నారు. నేను పార్టీలు మారింది ప్రజల శ్రేయస్సు కోసం,కాలనీల అభివృద్ధి కోసం పార్టీ మారిన తప్పా పదవుల కోసం కాదని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారి నేను పదవులు తెచ్చుకోలేదని అన్నారు. అంతకుముందు గట్టు యాదవ్ మాట్లాడుతూ.... 201 సంవత్సరం నుండి మేము రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వ్యాపారాలు చేసుకుంటూ సంపాదించిన తప్పా అక్రమంగా సంపాదించుకోలేదని అన్నారు. అక్రమంగా సంపాదించిన ఏ ఒక్క రూపాయి ఉన్న కూడా దేనికైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. బెల్లం సుబ్బయ్యతో కాంట్రాక్టర్ పనులు నడిపించింది చిన్నారెడ్డి అని అన్నారు. రాజకీయాలకు వచ్చి ఒక్క రూపాయి కూడా సంపాదించింది లేదని ఆయన తెలిపారు. అవినీతి ఆరోపణలు చేసే ముందు వాటిని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.మరోసారి వ్యక్తిగత ఆరోపణ చేస్తే సహించేది లేదని అన్నారు. అభివృద్ధిపై ఏ చర్చకైనా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నిక నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు సూర్యవంశం గిరి, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నూతనంగా ఎనిమిది పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త: వనపర్తి నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాల గురించి, పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పుల వివరాలగురించి, వనపర్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వనపర్తి పట్టణ బీఆర్ఎస్, పార్టీ తరపున పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి సమావేశానికి హాజరయ్యారు. వనపర్తి నియోజకవర్గంలో కొత్తగా 8 పోలింగ్ స్టేషన్లు, వనపర్తి మండలం దత్తాయిపల్లి పెద్దతండాకు 1 పోలింగ్ స్టేషన్ వనపర్తి పట్టణం శ్రీనివాసపురానికి 1 పోలింగ్ స్టేషన్, పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండా 1 పోలింగ్ స్టేషన్ మొత్తం 8 కొత్తగా పోలింగ్ స్టేషన్ల వివరాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో పాటు ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్ రాజేందర్ గౌడ్, ఎన్నికల అధికారి రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత

- కొల్లాపూర్ ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి

102 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల,ఆగస్టు2,ప్రభాతవార్త: కొల్లాపూర్ ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్‌రెడ్డి వీపనగండ్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 102 వాహనాన్ని కేటాయించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా బడ్జెట్‌లో వైద్య రంగానికి నిధులు కేటాయించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీపీ కమలేశ్వర్‌రావు, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కల్వరాల సర్పంచ్ , మార్కెట్ యార్డు చైర్మన్ సాయిబాబా, వివిధ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి

ఖిల్లాఘణపురం,ఆగస్టు2,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో బుధవారం స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, మండల జడ్పీటీసీ సామ్య నాయక్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు భూమయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

అనిరుధ్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదు

● కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి

మాట్లాడుతున్న మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి

మిడ్జిల్,ఆగస్టు 02 ప్రభాతవార్త: మిడ్జిల్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అన్వర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. గతంలో మండల కేంద్రంలో ఇండ్లు కట్టిస్తామని కొబ్బరికాయలు కొట్టి ఇప్పటి వరకు దాని ఊపే లేదని విమర్శించారు. మా నాయకుడు ప్రజాహిత పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ మానాయకుని ఆశీర్వదిస్తున్నారు. ఇది చూసి ఓర్వలేక మా నాయకునిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇది మీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా దిగజారుడు మాటలు మానుకోవాలని హెచ్చరించారు. మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరగబడతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్,ఎంపిటిసిలు ఎండిగౌస్, రాజయ్య, నరసింహగౌడ్, జిల్లాఎస్టీ సెల్‌నాయకుడు శంకర్‌నాయక్, శ్రీనివాసులు నాయక్,మల్లికార్జున్‌రెడ్డి, ఉస్మాన్, రాజునాయక్, బీరప్ప, కృష్ణయాదవ్, లాలు, శ్రీశైలం, సందీప్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను కలిసిన వాల్మీకి నాయకులు

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పిస్తున్న వాల్మీకి నాయకులు

అలంపూర్,ఆగస్టు 02 ప్రభాతవార్త: అలంపూర్ మాజీ ఎమ్మెల్యే,ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ నేతృత్వంలో ఢిల్లీలో నడిగడ్డ వాల్మీకి నాయకులు ఎస్‌టి సాధనలో భాగంగా శాసనసభ సమావేశంలో వాల్మీకుల గురించి, వారి స్థితిగతుల గురించి అలాగే బోయలను ఎస్టీలో చేర్చుటకు వారు అర్హులని శాసనసభలో మాట్లాడినందుకు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపి కేంద్రంలో కూడా మీ సహాయ సహకారాలు ఇవ్వాలని తెలిపారు. నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో వాల్మీకుల ప్రస్తావన తీసుకువచ్చినందుకు వాల్మీకి బోయలు కృతజ్ఞతలు తెలిపి రేపుజరిగే పార్లమెంట్‌లో కూడా మరొకసారి వాల్మీకి బోయల ప్రస్తావన తీసుకువచ్చి ఎస్టీ సాధన జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రేపు కేంద్ర మంత్రులను కలవడం జరుగుతుందని అలాగే వాల్మీకి బోయల ఎస్టీ జాబితాకు కృషి చేస్తున్న సంపత్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరబాబు నేతృత్వంలో గద్వాల నుండి వాల్మీకి నాయకులు బల్గెర నారాయణరెడ్డి, నాగశంకర్,సద్దల రాములు,ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రఘునాయుడు, అలంపూర్ నుండి ఎనుముల నాగరాజు, మద్దిలేటి, ఎల్కూర్ శ్రీనివాసులు, పైపాడు శ్రీనివాసులు, జగన్‌నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

కంపెనీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

మక్తల్,ఆగస్టు 02 ప్రభాతవార్త: చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని కంపెనీ ఎదురుగా ఎక్లాస్‌పూర్ గేటు దగ్గర జరుగుతున్న నిరవధిక రిలే ధర్నాలు 33వ రోజుకు చేరాయి. కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఎస్.లక్ష్మయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇథనాల్ ఉత్పత్తులను దొంగచాటుగా ప్రారంభిచడమే కాకుండా వ్యర్థ పదార్థాలను, విష రసాయనాలను మన్నెవాగులోకి వదిలిపెడుతూ, జీరో లిక్విడ్ డిఛార్జ్ అని కంపెనీ యజమానులు చెప్పడం ఒట్టి బూటకమని తేలిపోయిందన్నారు.ఆ విషపు నీరుఊకచెట్టువాగు, రామన్‌పాడు డ్యాం, కోయిల్ సాగర్ జలాలను కలుషితం చేస్తాయి. మన్యవాగులో వ్యర్థాలను విడుస్తున్న కంపెనీ యజమానిపై కేసులు నమోదు చేయాలన్నారు. భవి ష్యత్తులో కూడా పోరాట కమిటి చెప్పిన నిజాలు అన్ని నిర్ధారణ అవుతా యన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దుకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో మధు,బండారి నరేందర్,బండారి వెంకటయ్య, దాసరి లక్ష్మమ్మ, ఉత్సవాల నాగమ్మ, బోయ పద్మమ్మ, లంకల లక్ష్మయ్య, లంకాల మణెమ్మ, కలవాల నరసమ్మ, మెట్ల జయమ్మ, పట్టిసీనమ్మ పాల్గొన్నారు.

దేవరకద్ర తహసీల్దార్‌కు ఘన సన్మానం

దేవరకద్ర,ఆగస్టు 02 ప్రభాతవార్త: బదిలీపై వెళ్లిన దేవరకద్ర తహసిల్దార్ జ్యోతిని బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ జ్యోతి వనపర్తి జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో తహసిల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన సమావేశంలో తహసిల్దార్ జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ప్రసంగిస్తూ మండలానికి తహసిల్దార్ జ్యోతి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాలరాజు, పాలమూరు రెడ్డి సేవా సమితి టౌన్ అధ్యక్షుడు బండ హన్మిరెడ్డి, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మన్‌డోకూర్ నరెందర్‌రెడ్డి,నాయకులు బండవెంకట్‌రెడ్డి, కొండభాస్కర్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, బీసు శ్రీనివాస్‌రెడ్డి, మధు, కో ఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష, ఉప్పరి సత్యం, మెడికల్ షాపు రాము పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం

అమరచింత,ఆగస్టు 2, ప్రభాతవార్త: బిడ్డ పుట్టిన గంటకే తల్లి ముర్రుపాలిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగ భూషణంగౌడ్ అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా

ముగిసిన పురాణ ప్రవచన సప్తాహం

నవాబ్‌పేట,ఆగస్టు 02 ప్రభాతవార్త: అధిక శ్రావణ మాసం పురస్కరించుకుని ఇప్పటూరు శివాలయంలో జులై 26 నుండి ప్రారంభమైన పురాణ ప్రవచన సప్తాహము 7వ రోజు ఆగస్టు 1వ తేదీ మంగళవారం సుసంపన్నమైంది. ముగింపు రోజు సందర్భంగా శ్రీదేశ్‌పాండే సూర్యప్రకాష్‌రావు రుక్మిణి కళ్యాణం ఘట్టాన్ని వివరించారు. అనంతరం ప్రవచకులు శ్రీ కందాళ శ్రీనివాచార్యులు, సూర్యప్రకాష్‌రావులను దేవస్థాన కమిటి సన్మానించింది. నర్సింగ రావు పంతులు వందన సమర్పణ చేశారు. మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణతో 7 రోజుల పురాణ ప్రవచన కార్యక్రమం ముగిసింది.

తల్లిపాలతోనే బిడ్డకి సంపూర్ణ ఆరోగ్యం

అమరచింత,ఆగస్టు2,ప్రభాతవార్త: బిడ్డ పుట్టిన గంటకే తల్లి ముర్రుపాలు ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎలాంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె అన్నారు. గర్భిణీలు, బాలింతలు రోజు ఆకు కూరలు తినడం వల్ల, ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడీ కేంద్రాలలో పాలు గుడ్లు పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వారిని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అంగన్వాడీ టీచర్లను కోరారు. అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, బాలేశ్వరి, శశికళ, వజ్రమ్మ పాల్గొన్నారు.

అలంపూర్,ఆగస్టు 02 ప్రభాతవార్త: రాజోలి మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ అమ్మపాల అమృతమని, నవజాత శిశువు పెరగడానికి, ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. పుట్టినబిడ్డకు గంటలోపల తల్లి ముర్రుపాలు పట్టించాలని,ముర్రు పాలలో రోగనిరోధక శక్తి లభిస్తుందని ఆయన అన్నారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు రొమ్ముక్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడుతుందని చెప్పారు. అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, ఏఎన్ఎం మద్దమ్మ, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, సరస్వతి, అనిత, మంజుల పాల్గొన్నారు.

వెల్దండ, ఆగస్టు02 ప్రభాతవార్త: అప్పుడే పుట్టిన బిడ్డకు తన తల్లివద్ద తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి అన్నారు. వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి టీఆర్ఎస్‌లో చేరిక

అమరచింత,ఆగస్టు2,ప్రభాతవార్త: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని చూసి బుధవారం అమరచింత పట్టణానికి చెందిన పది మంది యువకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. టీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరుతున్నారని వారికి టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, రఫీ, తోకలి రమేష్, చిన్న బాలరాజు, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ శివ తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

కోయిల్‌కొండ,ఆగస్టు 02 ప్రభాతవార్త: కోయిల్‌కొండ మండలం కేశవాపూర్ గ్రామ పంచాయతీలో విత్తనశుద్ధి, పురుగుల మందు పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ బత్తుల మొగులయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి అధికారులు హాజరై రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి కూరగాయల పంటలపై పలు రకాల సూచనలు రైతులకు ఇచ్చారు. కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతుక్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ అధికారి రవిశంకర్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో 20 మంది పురుషులకు, మహిలలకు, 10 మంది కూరగాయల రైతులకు వారంలో ఒకరోజు సమగ్ర సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా నూకం వెంకటేష్ నియామకం

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన నూకం వెంకటేష్ నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన బండా ప్రకాష్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సత్తయ్య, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, యువజన ప్రధాన కార్యదర్శి జగన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య, మండలాధ్యక్షులు మల్లేష్, నూకం శ్రీనివాసులు, లాలయ్య, చంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో తాలూకా కమిటీ సభ్యులకు ఘన సన్మానం

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: ఇటీవల గౌడ సంఘం తాలూకా కమిటీని ఎన్నుకున్న సందర్భంగా మండల కేంద్రంలో తాలూకా గౌడ కమిటీ సభ్యులను గౌడ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. తాలూకా ఉపాధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్,మట్టమదన్‌గౌడ్, కార్యదర్శులు చెన్నయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, బోయినపల్లి అంజయ్యగౌడ్, పాల శ్రీనుగౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షులు మట్ట విష్ణుగౌడ్, సాయికృష్ణగౌడ్, కోటేశ్వర్‌గౌడ్, జంగయ్యగౌడ్, సాయిబాబాగౌడ్, రమేష్‌గౌడ్ లను సన్మానిం చారు. కార్యక్రమంలో మట్ట వెంకటయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్, రమేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 సీట్లు గెలవబోతున్నాం
- మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 02 ప్రభాతవార్త: భూ కబ్జాలను రేవంత్‌రెడ్డి బయటకు తీస్తున్నందుకే, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్‌రెడ్డిపై అవాక్కులు, చవాక్కులు పేలుతున్నారని, టిఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి పాల మూరు జిల్లాలో కాలం చెల్లిందని, కాంగ్రెస్‌పార్టీ 14 అసెంబ్లీ సీట్లకు 14 అసెంబ్లీ సీట్లను గెలవబోతుందని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలసి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదని, ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన భూకబ్జాలపై పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. పూర్తి ఆధారాలతోనే రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారని ఈ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. నిన్న దేవరకద్ర కాంట్రాక్టర్ కమ్, ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కట్టిన కోయిల్‌సాగర్ ప్రాజెక్టు వద్ద నీళ్లువదులుతూ కాంగ్రెస పార్టీ 50 ఏళ్లలో ఏమి చేయలేదని ప్రగల్భాలు పలకడం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోయిల్‌సాగర్ ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి రెండు పంటలకు నీరందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.మేము కట్టిన ప్రాజెక్టులో పూలు చల్లి, నీళ్లువదిలి, మమ్మల్ని విమర్శించడం ఎమ్మెల్యే సిగ్గులేని తనానికి నిదర్శనం అన్నారు. మమ్మల్ని విమర్శించే స్థాయి అర్హత వెంకటేశ్వర్‌రెడ్డికి లేదన్నారు. చెక్‌డ్యామ్‌లు అంటూ చెప్పుకోవడం తప్ప వెంకటేశ్వర్‌రెడ్డి చేసిందేమిలేదన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డావన్న విషయం దేవరకద్ర నియోజకవర్గ ప్రజానీకానికి మొత్తం తెలుసని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతా రాఘవేంద్రరాజు, జిల్లా ఎస్టీసెల్ చైర్మన్ లింగం నాయక్, భూత్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు లిక్కివిజయగౌడ్ పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

- ఊకచెట్టు వాగును భవిష్యత్తులో జీవనదిలా మారుస్తాం
- చెక్ డ్యాములతోనే భూగర్భ జలాలు మెండు
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వరద జలాలకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు

చిన్నచింతకుంట,ఆగస్టు 02 ప్రభాతవార్త: ఊకచెట్టు వాగులో నిరంతరం నీరుపారించి భవిష్యత్తులో జీవనదిలా మారుస్తామని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఊకచెట్టు వాగు వంతెన కింద నిర్మించిన చెక్ డ్యాంతో వరద నీరు నిలిచి జలకళను సంతరించుకోగా బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి వరద జలాలకు పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాగుపై చెక్ డ్యాం నిర్మాణాల వల్ల భూగర్భ జలాలు పెరిగి ఇటు త్రాగునీరుకు అటు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని రైతు సంక్షేమంగా ఉంటే తెలంగాణ సంక్షేమంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా మండల ప్రజల ఆకాంక్ష అయిన వాగుపై 41 కోట్లతో వంతెన చెక్‌డ్యాం, బిటి రోడ్డు నిర్మాణాన్ని నెరవేర్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగానికి మూడు గంటల ఉచిత విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా ప్రజలే తేల్చుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఒకటో వార్డులో ఎమ్మెల్యే నిధులతో సంతబజార్, శ్రీఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఎంపిటిసి 2నిధులతో ఐమాక్స్ దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కెసిఆర్ పాలనలో గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి,జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, విండో ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, పార్టీ యూత్ మండల అధ్యక్షులు లంకాల రాఘవేందర్‌రెడ్డి, దేవరకద్ర మార్కెట్ వైస్ ఛైర్మన్ దశరథ్‌రెడ్డి, ఎంపిటిసి ఉషారాణి ప్రేమ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పోస్టర్ విడుదల

- రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ
- అడ్మిషన్లు పెంచేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్
- ఆగస్టు 10 వరకు చేరేందుకు అవకాశం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 02 ప్రభాతవార్త: అందరు చదువుకోవాలని కోరిక ఉన్నప్పటికి కుటుంబ పరిస్థితులు, పేదరికం కారణంగా అనేక మంది విద్యార్థులు చదువుకు దూరమవుతుంటారు. ఈ క్రమంలో చదువు మధ్యలో వదిలేసిన యువతీ, యువకులకు చదువుకునేందుకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ ఓపెన్ స్కూల్ విధానాన్ని తీసుకువచ్చింది. దీంతో ఎస్ఎస్సి పూర్తి కాకుండా 14 సంవత్సరాలు నిండి, చదవడం, రాయడం వస్తే చాలు అడ్మిషన్ ఇస్తారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత పదో తరగతి పరీక్ష రాయవచ్చు. ఇంటర్‌లో చేరడానికి 16 ఏళ్ల నిండి ఉండాలి. ఆగస్టు 10వ తేదీ వరకు స్థానిక నారాయణపేట విద్యార్థులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. చేరిన విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందజేస్తుంది. స్థానికంగా ఉండే హైస్కూల్లో అడ్మిషన్ పొందే వెసలుబాటు ఉంది.వీటి నిర్వహణ బాధ్యతలు పూర్తిగా పలు హైస్కూల్ హెచ్ఎంలకు బాధ్యతలు అప్పగించారు. ఇందులో విద్యార్థులు ఎస్ఎస్సి, ఇంటర్ వారికి ప్రతిఆదివారం తరగతులు నిర్వహిస్తారు.వివిధ పనులు చేసుకునే వారు ఈ తరగతులకు హాజరై పాఠాలు వినే అవకాశం ఉంటుంది. ఓపెన్ స్కూల్ ద్వారా విద్యార్థులు ఎస్ఎస్సి, ఇంటర్ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్‌లు అందిస్తారు. వీరిని నేరుగా పాఠశాలలకు వెళ్లి రెగ్యులర్ చదివిన వారితోసమానంగా పరిగణిస్తారు.ఓపెన్ డిగ్రీ చేసేందుకు అంబేద్కర్, రాంరెడ్డి తదితర యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్లు ఇస్తున్నాయి. కాని మానేసిన ఓపెన్ పద్ధతిలో ఎస్ఎస్సి, ఇంటర్ సర్టిఫికెట్లు ఇచ్చే ఏకైక ప్రభుత్వ సంస్థ ఓపెన్ స్కూల్‌అని తెలిపారు.ఇకనకడ చదువు పూర్తయ్యాక విద్యార్థులు ఎస్ఎస్సి పాసైతే ఇంటర్ చేయవచ్చని తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు అడ్మిషన్ నేరుగా,ఆన్‌లైన్‌లో చేసుకునేందుకు అవకాశం ఉంది.30 వరకు ఫైన్‌తో అడ్మిషన్ పొందవచ్చు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పాల్గొన్నారు.

ఒకే గదిలో ఏడు తరగతులు?!

ఇక్కడ సిబ్బంది ఏడుగురు.. డిప్యుటేషన్‌పై ఇద్దరు

ఒకే గదిలో విద్యనభ్యసిస్తున్న దారారం గ్రామ పాఠశాల విద్యార్థులు

లింగాల,ఆగస్టు 02 ప్రభాతవార్త: బడి ఉన్నచోట విద్యార్థులు ఉండరు. విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు ఉండరు. బడి ఉపాధ్యాయులు ఉన్నచోట సౌకర్యాలు ఉండవు. ఇవన్ని ఉన్న అసలు అక్కడ బడే ఉండదు. బడి ఉన్న శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతూ ఉంటుంది. ఇది ప్రభుత్వ పాఠశాల దారారం గ్రామ పరిస్థితి. మండల పరిధిలోని దారారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉంది. ఇందులో మొత్తం విద్యార్థులు 72పై చిలుకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు, వసతులు సక్రమంగా లేకపోవడంతో ఇద్దరుఉపాధ్యాయులను వేరే పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపించారు.ప్రస్తుతం ఆపాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.ఆ పాఠశాల మొత్తం విద్యార్థులు ఒకే గదిలో చదవాల్సి వస్తుంది. గదులు ఉన్నాయి కానీ మరమ్మతులకు నోచుకోవడం లేదు.వర్షం కురిస్తే మాత్రం భయం భయంగా సిబ్బంది,విద్యార్థులు కాలం గడుపుతున్నారు. ఇక్కడ గదులకు సక్రమంగా తలుపులు లేకపోవడంతో జంతువులు వచ్చి మాల, మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు.వంటగదులు కూడా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెంటనేపాఠశాలలో ఉన్న గదులకు త్వరగా మరమ్మతులు చేయించి, మన ఊరు మనబడి కింద కొత్త భవనం మంజూరు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్వరాష్ట్రంలోనే పల్లెలు,పట్టణాలు అభివృద్ధిబాట

- పారిశుద్ధ్యం మెరుగై వ్యాధులు తగ్గాయి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 02 ప్రభాతవార్త: తెలంగాణ వచ్చాకే, పల్లెలు,పట్టణాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని, పారిశుద్ధ్యం కూడా మెరుగవడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం తగ్గిందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు దామోదర సంజీవయ్య కాలనీ మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డు వికాస్‌నగర్ కాలనీలో రూ.10.00 లక్షలతో చేపట్టనున్న నూతన మైనార్టీ కమ్యూనిటీ హాల్, కంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డుకు100 శాతం డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులరైజ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ విఆర్ఎలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విఆర్ఎలు

భారతమ్మ పార్థివ దేహానికి నివాళి: జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండపేట సర్పంచ్ నాగోజీ మాతృమూర్తి భారతమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం ఉదయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామానికి చేరుకుని భారతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు.

అదనపు పోలింగ్ స్టేషన్లు అవసరం ఉంటే సూచించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

స్పందించిన పార్టీ ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారు. వాటిని క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించి తగు నివేదిక ఇవ్వాల్సిందిగా ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలోఆర్డీవో పద్మావతి, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వనపర్తి టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త: జిల్లాలో సవరించిన నూతన ఓటరు జాబితాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగా ఏమైనా పోలింగ్ స్టేషన్‌లు అవసరం ఉంటే సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం ఉదయం వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్లు నమోదు కావడం , కొంతమంది ఇతర పోలింగ్ స్టేషన్లకు మారడం లేదా నియోజకవర్గం మారడం వంటి మార్పులు చేర్పులు జరిగాయని ఇందుకు అనుగుణంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచడం లేదా వాటికి ఇతర స్థలాలకు మార్చడం వంటి సూచనలు ఉంటే చెప్పాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. ఇందుకు

ఆర్థిక సాయం అందజేసిన జడ్పీటీసీ

అడ్డాకుల,ఆగస్టు2,ప్రభాతవార్త: అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో పెంకుల మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. స్థానిక మండల నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న మండల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తక్షణమే కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కమిటీ ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్,వార్డు సభ్యులు మోహన్, రామచంద్రయ్య,సుందర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మూసాపేట,ఆగస్టు 02 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. మూసాపేట మండల పరిధిలోని నిజలాపూర్ గ్రామానికి చెంది న చెన్నయ్యకు మూడు లక్షల చెక్కును అలాగే అచ్చయిపల్లి గ్రామానికి చెందిన శాంతన్నకు 13,500ల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి అందజేశారు.జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్, అచ్చయిపల్లి సర్పంచ్‌చంద్రశేఖర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.